నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


శుక్రవారం 8 మార్చ్ 2024


# ఆడపిల్ల చదువుతో...
# న్యాయం ధర్మం


వివరాలు 2లో


విద్యా రంగానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత.

138.10 కోట్ల నిధులతో అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.





దామోదర్ రాజనరసింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.

## బివిఆర్ఐటి కళాశాలలో
# ఈ బాజా పోటీలు

విద్యుత్ వాహనాల సాంకేతిక బ్రేక్ పరీక్షలు








వివరాలు 4లో


## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప...
# చేసిన కెసిఆర్





- రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి లబ్దిదారులు
- జోగిపేటలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరిస్తా
- 139 కోట్లతో పలు అభివృద్ది పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర విద్యవైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ


వివరాలు 2లో


# ఘనంగా 111వ
## మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




వివరాలు 4లో


# దేవాలయ చైర్మన్‌గా వెంకన్న



కంగ్టి మేజర్ న్యూస్ : శ్రీ సిద్దేశ్వర దేవస్థానం చైర్మన్ గా దారం వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం డిసిసిబి ప్రధాన కార్యదర్శి పి. చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. దేవస్థానం కమిటీ మండలి సభ్యులు దారం వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా జి. చెన్ బసప్ప, కె. భూమా రెడ్డి, మూలె గుండమ్మ, ఎ. హన్మంత్, ఎం. పవన్ కుమార్ గౌడ్, జైమహారాజ్, బి. అంజన్నలను డైరెక్టర్ లుగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అనంతరం వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని, భక్తులకు అన్ని విధాల సకల సౌకర్యాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.

# సంకల్ప శక్తి అధికం

**– జడ్పీటీసీ కనగండ్ల కవిత**



బెజ్జంకి,సూర్యన్యూస్:మహిళల్లో సంకల్పశక్తి అధికంగా ఉంటుందని అనుకుంటే ఏదైనా సాధించగలరని జడ్పీటీసీ కనగండ్ల కవిత అన్నారు.మండల పరిధిలోని దాచారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఎంపీటీసీ కొలిపాక రాజు ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఆమె హాజరై కేక్ కోసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ కవిత మాట్లాడుతూ తల్లి,సోదరి,భార్య,గృహిణిగా మహిళలు బహుళ పాత్రను పోషిస్తూ వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తున్నారన్నారు.మహిళల సమానత్వం సాధికారత సామాజిక మార్పుపై అవగాహన కలిగి ఉండాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు,ఆశా కార్యకర్తలు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

# ఆడపిల్ల చదువుతో...
# న్యాయం ధర్మం

## విద్యా రంగానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత.

మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఆడపిల్లల చదువుతో న్యాయం ధర్మం నిలుస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . గురువారం సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో దాదాపు రూ.138 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి శంకుస్థాపనాలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆడపిల్లలు చదువుకుంటే న్యాయం ధర్మం నిలుస్తుందని ఆడపిల్లల చదువుతూ కుటుంబ పరిస్థితులు మెరుగు పడడంతో పాటు సమాజంలో కూడా మార్పు వస్తుంది అన్నారు. ఉన్నత చదువులు చదివి ఆడపిల్లలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం కృషి చేయనున్నట్లు తెలిపారు.మా ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మెదక్ జిల్లా చరిత్రలోనే జోగుపేటకు గుర్తింపు ఉందన్నారు జిల్లాలోని మొట్టమొదటి డిగ్రీ కళాశాల జోగిపేటలో ఏర్పాటయిందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా జోగిపేట డిగ్రీ కళాశాలలో నిలిచిపోయిన తెలుగు మీడియం బీకాం జనరల్ కోర్సును తిరిగి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 2.30 కోట్లతో, 6కోట్లతో మున్సిపల్ నూతన భవనం నిర్మాణ,4.15 కోట్లతో డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంగుపేట వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణ పనుల తోపాటు , 20 కోట్ల నిధులతో సంగుపేట నుంచి అన్నసాగర్ వరకు నాలుగు లైన్ల నేషనల్ హైవే రోడ్డు బటర్ ప్లై లెట్స్ ,2 కోట్ల నిధులతో జోగిపేట స్టేడియం అభివృద్ధి, ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 20 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణపనులు,పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.శంకుస్థాపన చేశారు. సంగుపేట నుండి అన్నసాగర్ వరకు లైన్ రోడ్డు 20 లక్షలు, పాలిటెక్నిక్ 98 లక్షలు, కేజీబీవీ ప్రహరీ గోడ ప్రారంభోత్సవం, కేజీబీవీ బ్యాలెన్స్ వర్క్స్ 124, లక్షలు( సిసి రోడ్లు లైట్లు త్రాగునీరు ) నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి దామోదర్ రాజనర్సింహడిగ్రీ కాలేజ్ తెలుగు మీడియం సెక్షన్ లో కంప్యూటర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు.రూ.80 కోట్ల నిధులతో జోగిపేట నుండి అజ్జమర్రి వరకు మంజీరా నది పై వంతెనతో రోడ్డు నిర్మాణ పనులకు ,జోగిపేట పట్టణంలోని లబ్ధిదారులకు గృహ జ్యోతి జీరో బిల్ పత్రాల ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ – బి ఈ ఈ రాంబాబు , ఈ పి హెచ్ వీర ప్రతాప్ , డి సి హెచ్ ఓ సంగారెడ్డి , ఆర్ డి ఓ పాండు టీఎస్ఈడబ్ల్యూఐడిసి డిప్యూటీ ఈ ఈ ,రాం కుమార్, మునిసిపల్ కమిషనర్ తిరుపతి , తహసీల్దార్ ఆంథోనీ , కేజీబీవీ ప్రిన్సిపల్స్ జ్యోతి ,మాజీ ఎం పి సురేష్ షెట్కార్ , సంబంధిత అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .



# ఘనంగా 111వ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## అదనపు కలెక్టర్ చంద్రశేకర్



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఘనంగా 111 వ మహిళా దినోత్సవ వేడుకలు, మహిళల విద్యతోనే అన్ని విధాల అభివృద్ధి మహిళలు అన్ని రంగాలలో రాణించాలి . లింగ వివక్షత పూర్తిస్థాయిలో రూపుమాపాలి... అదనపు కలెక్టర్ చంద్రశేకర్ గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలందరికీ




అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు.ఇంటి నుండే మార్పు ప్రారంభం కావాలని, మగపిల్లలు,ఆడపిల్లలని వేరువేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో మార్పు తీసుకు రావాలన్నారు. సమాజంలో పూర్తిస్థాయిలో లింగ వివక్షత రూపు మాయాలని, అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు.మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకు వెళ్తున్నారన్నారని అభినందించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఇతర మహిళలు ఉద్యోగినిలు లింగ వివక్షత లేకుండా ఆడపిల్లను, మగ పిల్లాడిని సమానంగా చూడాలని, ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలని అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఉందన్నారు. మహిళలపై అరాచకాలు జరగకుండా ఎలా నిరోధించవచ్చు, మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.మహిళలు విద్య వైద్యం,వ్యాపార, రాజకీయంగా, ఇతర అన్ని రంగాలలో అన్నింటా ముందుండి ఉన్నతంగా రాణించాలన్నారు. అమ్మాయిలు తాము ఎంచుకున్న రంగంలో రాణించేలా తల్లిదండ్రుల ప్రోత్సహించాలన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ, పద్మజ రాణి ,మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి ,డి.యం.ఎచ్.ఓ గాయత్రీ దేవి మెప్మ పి.డి. గీత,పట్టణ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ భాస్కర్ సి డి పి వో లు, అంగన్వాడీ మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న కేతకి బ్రహ్మోత్సవాలు



ఝరాసంగం, మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని లోని కేతకి సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగుతాయి. ఈసారి కూడా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పలు కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, శేష వాహన సేవ ఊరేగింపు, రాత్రి పల్లకి సేవ తదితర కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టారు. కాగా శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు తండోప తండాలుగా తరలి రాను నందున అందుకు అవసరమైన ఏర్పాట్లను చేశారు. గురువారం పోలీస్, ఆలయ తదితర శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి లోటుపాటు జరగకుండా చూడడానికి సిబ్బందిని సమయత్తం చేస్తూ సమీక్ష చేపట్టారు.భక్తులు సహకరించి జాతర కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ ఈవో శశిధర్ కోరారు.

# గజ్వేల్ ఏసిపిగా బాధ్యతలు చేపట్టిన కే. పురుషోత్తం రెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపిగా కే. పురుషోత్తం రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసీపీని అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు ఎంపీ ఎలక్షన్ సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కొప్పుల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో ప్రారంభమైన జాతర ఉత్సవాలు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంఘమేశ్వర దేవాలయంలో జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఉదయం వేద బ్రాహ్మణ పండితుల మధ్య ఆలయంలో గణపతి పూజ.. పుణ్యాహవాచనం.. రుత్విక్ వరణం.. అగ్ని ప్రతిష్ఠాపన దుర్గాభవాని అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు.. జాతర ఏర్పాట్లను పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది.. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆర్ ఐ శరణప్ప తదితర అధికారులు పరిశీలించారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు..



ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు.. సీతారామారావు సతీష్ గౌడ్ గాండ్ల సంగమేశ్వర్ మురళి కొత్తపేట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ బీఆర్ఎస్ పొత్తు అనైతికం



రామాయంపేట మేజర్ న్యూస్ : బీఎస్పీ బీఆర్ఎస్ పొత్తు అనైతికమని నిజాంపేట మాల మహానాడు మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య అన్నారు ఆయన ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో దొరల తెలంగాణ వద్దు బహుజన రాజ్యాధికారం కావాలని బిఎస్పి అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారని మరి బిఆర్ఎస్ తో ఏ విధంగా పొత్తు కుదుర్చుకున్నారు అర్థం కావడం లేదన్నారు. కెసిఆర్ మాయలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పడిపోయారని ప్రతిసారి కేసీఆర్ దళితుల పేరు చెప్పి ఓట్లు దండుకోవడానికి కొత్తగా వ్యూహాలు పన్నుతున్నారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొట్టమొదటిగా దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడని విమర్శించారు. కెసిఆర్ ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించాలని బహుజనుల తెలంగాణ కావాలని బహుజనుల కోసమే బిఎస్పి లో చేరానని గతంలో పలుమార్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పడం జరిగిందని మరి కెసిఆర్ తో ఎందుకు పొత్తు కుదుర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు . నక్క మాదిరిగా కెసిఆర్ మోసాలను గమనించే ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారని ఇప్పటికైనా బిఎస్పి నాయకులు గమనించాలన్నారు. బహుజనులందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని పార్లమెంటు ఎన్నికలలో 15 ఎంపీస్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు.

## రావుస్ పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలోని రావుస్ పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పాఠశాల విద్యార్థినులతో ఉపాధ్యాయురాలతో ఆట, పాటలతో మహిళా దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు మహిళ లేనిదే లోకం లేదన్నారు పురుషుల కన్నా లకు అధిక మేధస్సు ఉంటుందన్నారు రాజకీయాలలో గాని




సమాజసేవలో గాని మన వనితలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో రావుస్ పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

**: రాచర్ల నరేష్ గుప్తా**



జగదేవపూర్, మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండల ప్రజలకు తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి వారు కోరిన కోర్కెలు నెరవేరాలి అని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని కోరుకున్నామన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు





రామాయంపేట మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టి ఆర్ టి ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు రామాయంపేట పట్టణం లోని ఎర్రం విఠల్ ఫంక్షన్ హాల్ లో 200 మంది మహిళలు ఈ సదస్సుకు హాజరు కావడం హాజరు జరిగిందని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన వాయిస్ ఆఫ్ భారత్ వ్యవస్థాపకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ మహిళల రక్షణ విషయంలో సమాజంలో చాలా మార్పులు అవసరం ఉందని అన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని మహిళలలను అసభ్యకరంగా చిత్రీకరించడం దారుణం. వారి భద్రత పట్ల ప్రభుత్వాలు ఇంకా కట్టుదిట్టమైన చట్టాలను రూపకల్పన చేయాల్సి ఉందని అన్నారు. టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ పట్ల అనాది కాలంగా గౌరవం పెంచే విధంగా వేదాలు, పురాణాలు చెబుతున్నప్పటికీ సమాజం ఆలోచనలు ఆ దిశగా ఉండకపోవడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం ప్రణీత్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ డి మోహన్ నరసింహారావు రషీద్ విద్యాసాగర్ రమేష్ నవీన్ రత్నాకర్ విట్టల్ శేఖర్ విఠోబా తో పాటు తదితరులు పాల్గొన్నారు

## శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట నియోజకవర్గ వర్గ ప్రజలకు మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం రోజున మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు..ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి మీ కోర్కెలు నెరవేరాలి అని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని కోరుకున్నారు...

## జాతీయ స్థాయి కబడ్డికి విద్యార్థి ఎంపిక

జహీరాబాద్ మేజర్ న్యూస్ : క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతాయి. చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని దిగ్వాల్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బి. అజయ్ నిరూపించారు. 17,18,19వ తేదిలలో జరిగిన రాష్ట్ర అసోసియేషన్ క్రీడలలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించి జాతీయ స్థాయి కబడ్డికి అజయ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి అజయ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, తమకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈశ్వరయ్యలకు కృతజ్ఞులు తెలిపారు.



## మత్స్యకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జూకల్ గ్రామ మత్స్యకార నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మత్స్య సహకార శాఖ జూనియర్ ఇన్స్పెక్టర్ రామాగౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా బేస్త గంగారం, ఉపాధ్యక్షుడిగా బేస్త రంగయ్య, కార్యదర్శిగా అశోక్, సభ్యులుగా బేస్త రాజు, శివాజి, బేతయ్య, రాములు, పెంటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బేస్త గంగారంకు రామాగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయం ముస్తాబు





పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : భక్తుల కోరిన కోరికలను తీర్చుతూ స్వయంభులింగంగా వెలిసిన కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.. పెద్ద శంకరంపేట మండల కేంద్రం నుండి 8 కిలోమీటర్ల దూరంలో కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం ఉంది.. ఈనెల 7వ తేదీ నుండి 10 వ తేదీ వరకు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.. ఇందులో భాగంగా 7వ తేదీన ఆలయంలో పుణ్యాహవాచనము. రుత్విక్ వరణము అగ్ని ప్రతిష్టాపన.. దుర్గా భవానికి అభిషేకము.... ఈనెల 8వ తేదీన మహాశివరాత్రి రుద్రాభిషేకము రుద్ర హోమము.. లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకము.. ఈనెల 9వ తేదీన ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం... సాయంత్రం మూడు గంటలకు శకట బ్రహ్మోత్సవం ( బండ్లు తిరుగుట) .. ఈనెల 10వ తేదీన పూర్ణాహుతి రాత్రికి రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.. నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో నుండి పెద్ద శంకరంపేట నుండి కొప్పల్ ఆలయ దేవస్థానం వరకు జాతర రోజులలో ప్రత్యేక బస్సులు నడపరున్నట్లు నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో బాధ్యులు పేర్కొన్నారు.. కొప్పల్ జాతర ఉత్సవాలలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ బాధ్యులు పేర్కొన్నారు..

## ప్రధాన కార్యదర్శిగా తిప్పారం మల్లేశం



బెజ్జంకి,సూర్యన్యూస్:కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి అనుబంధ గ్రామం పాపయ్యపల్లే కి చెందిన తిప్పారం మల్లేశంను నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేయగా.గురువారం పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ లు తిప్పారం మల్లేశంకు నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు,మండల కాంగ్రెస్ నాయకులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంకాళి ప్రవీణ్,నాయకులు జెల్ల ప్రభాకర్,బండి వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని ఉద్యోగాల నుండి తొలగించాలి

**: ఏ ఐ పీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నే కుమార్**




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇంగ్లీష్ టీచర్ సునిత,సి ఎస్ రవి,డి ఓ రాజు మరియు ఆమెకు సహకరిసున్న డి ఐ ఈ ఓ సూర్యప్రకాష్ కఠిన చర్యలు తీసుకోవాలని ఇంటర్ బోర్డు సెక్రటరీ శృతి ఓజా,ఎగ్జామినేశన్ కంట్రోలర్ జయప్రదబాయ్ లకు గురువారం రోజున ఏ ఐ పి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నే కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న సునిత అనే ఉపాధ్యాయురాలు ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం సబ్జెక్ట్ టీచర్ కళాశాలలో కి రాకూడదు, అలాగే పరీక్ష జరిగే గదుల్లోకి వెళ్ళకూడదు.అనే నిబంధనలు ఉన్నప్పటికీ ఈ నెల 02 న నిబంధనలను లెక్కచేయకుండా ఉదయం 9.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష అయిపోయిన తర్వాత కూడా అక్కడే ఉంది. పరీక్ష సమయంలో కూడా ప్రతి పరీక్ష గదికి వెళ్లి విద్యార్థులకు సహకరించే ప్రయత్నం చేసింది.ఈ విషయమై ఇంటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయగా వారు స్థానిక డి ఐ ఈ ఓ ను అక్కడికి పంపగా 11.30 నిమిషాలకు డి ఐ ఈ ఓ సూర్యప్రకాష్ అక్కడికి చేరుకున్నారు.వారు వచ్చి పేపర్ ప్యాకింగ్ అయిపోయి 1.30 కి బయటకు వచ్చిన కూడా సదరు ఉపాధ్యాయురాలు అక్కడే ఉంది. దీనిపై డి ఐ ఈ ఓ ను వివరణ అడగగా ఇంగ్లీష్ టీచర్ అక్కడే ఉందని, అలా తన సబ్జెక్ట్ పరీక్ష జరిగే రోజు ఆమె ఇక్కడ ఉండటం నిబంధనలకు విరుద్ధమని,వెంటనే పై అధికారులకు తెలియజేసి ఆమెను,ఆమెకు సహకరించిన వారిని ఉద్యోగాల నుండి తొలగించే అంశం పై చర్యలు తీసుకుంటామని తెలిపి,నేటికీ ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదనీ మండి పడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు వారికి సహకరిస్తున్న డి ఐ ఈ ఓ సూర్యప్రకాష్ పై చర్యలు వెంటనే తీసుకోవాలని, లేనిపక్షంలో ముఖ్యమంత్రి కి కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## మిలిగిరి పేట సూరారం వంతెన పునర్నిర్మాణం కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఈరోజు మిలిగిరి పేట మరియు సురారం వాగు యొక్క వంతెన పునర్నిర్మాణ కార్యక్రమం జరిగినది. ఇందులో రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు అలాగే ప్రస్తుత సురారం ఎంపీటీసీ మగదుమ్ మరియు మిలిగిరిపేట కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి షాబుద్దీన్ వెంకట్ రెడ్డి విట్టల్ రెడ్డి మన్నె పాండరి కిష్టయ్య రత్నయ్య మహేందర్ రెడ్డి నరసింహారెడ్డి మల్లారెడ్డి తుల్జారాం అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల నిధులను కేటాయించడం జరిగింది వాటిని సద్వినియోగపరచుకొని మిలిగిరి పేట్ సూరారం గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటుంది నిధులను కేటాయించినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారికి మరియు డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గారికి మరియు జెడ్పిటిసి శ్రీదేవి రామ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## శ్రీ సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణము నందు అతి పురాతనమైన ప్రాచీన శివాలయం, ( సోమేశ్వర స్వామి ఆలయం), తొమ్మిది సంవత్సరాల ముందు ఆరు నెలలు స్వామికి అత్యంత ప్రీతికరమైన గంగలోస్వామి మునిగి, మిగతా ఆరు నెలలు భక్తులచే పూజలు అందుకునే వాడు. పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణ మురికి నీరు చెరువులోకి కలపడం వలన ఆ సదాశివుడు జలదిగ్బంధమై దూప, దీప నైవేద్యాలు, అందుకోలేకపోయాడు. ఇంతటితో భక్తులకు దర్శన భాగ్యం కరువైంది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు భక్తుల సహాయ సహకారములచే శివాలయం చుట్టూ ఆనకట్ట వేయడం జరిగింది. తదుపరి కార్తీక పౌర్ణమి నుండి మరల స్వామివారి దర్శన భాగ్యం కలిగింది. కానీ ఆలయ ప్రాంగణంలో ఉండే కోనేరు మాత్రం మురికితో, బంక మట్టితో నిండడం వలన వాడడానికి వీలు లేకుండా పోయింది. ఈ కోనేరు దాదాపు 200 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసినది. ఈ సమస్యను ఆలయకమిటీ వారు పులిమామిడి రాజు వద్దకు తీసుకుళ్ళగా వెంటనే కోనేరును శుభ్రపరచుటకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆ వార్డుకు చెందిన పిట్టల రమేష్ కు బాధ్యతను అప్పజెప్పి పూడికను
తీయుస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా వారు తన అనుచరులతో కలిసి ఆలయాన్ని మరియు కోనేరును సందర్శించి పనులను వేగవంతం చేయాలని ఆలయ కమిటీ వారిని కోరడం జరిగింది. తదనాంతరం సోమేశ్వరుణ్ణి దర్శించుకున్నారు. ఇంత మంచి పని చేపిస్తున్న పులిమామిడి రాజును ఆలయసభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి పులిమామిడి రాజు సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలకు శివ భక్తులకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, ప్రభారీ దారం గురువారెడ్డి, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, కాలనీ వాసులు పిట్టల రవి, తేజస్విని, రాము, శివ స్వాములు రఘు గురుస్వామి, నాగరాజ్ స్వామి, తాలెల్మ రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం...!

**–బీఆర్ఎస్ నాయకులవి అసత్య ప్రచారం**
**–మంజూరైన రోడ్లని ప్రభుత్వం రద్దు చేయలేదు..**
**–కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్**



చిన్నకోడూర్,మేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లాకు మంజూరైన రోడ్లని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయలేదని.. బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చిన్నకోడూరు నుండి కిష్టపూర్ వరకు 4 లైన్ల రోడ్డును ప్రభుత్వం రద్దు చేసిందని అబద్దపు ప్రచారంతో మండల ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు.గత 2 సంవత్సరాల క్రితం మెకానిజం లో భాగంగ సిద్దిపేట ఎల్లమ్మ గుడి నుండి కిష్టాపూర్ వరకు రూ.148కోట్ల నిధులు మంజూరైనప్పటికి 66 కోట్లతో పేస్ వన్ సిద్దిపేట నుండి చిన్నకోడూరు వరకు పనులు ప్రారంభించి,పేస్ టూ రూ.82 కోట్ల తో చిన్నకోడూరు నుండి కిష్టాపూర్ వరకు నిధులు మంజూరై 2 సంవత్సరాలు దాటినా మాజీ మంత్రి హరీష్ రావు టెండర్లు పిలిచి పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.కమిషన్ వచ్చే పనులకే ప్రాధాన్యత నిస్తూ ప్రజలకు సౌకర్య వంతంగా ఉండే పనులను పక్కకు పెట్టారని ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తూ కల్లబొల్లి మాటలతో పబ్బం గడపాలని చూసిన బిఆర్ఎస్ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రజల పక్షాన ఉండే ప్రభుత్వం పై ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే.. బిఆర్ఎస్ నాయకులకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలందరు కాంగ్రెస్ వైపే ఉన్నారని 14 కు పైగా సీట్లు గెల్చుకుంటామని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పర్శరాం యాదవ్,సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి గుంజే రాజేందర్ నాయకులు ఇర్మల్ల ఎల్లయ్య, కొలను గణేష్, గుండు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐ టి కళాశాలలో కొనసాగుతున్న ఈ బాజా పోటీలు

### విద్యుత్ వాహనాల సాంకేతిక బ్రేక్ పరీక్షలు



నర్సాపూర్. సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి కళాశాలలో నిర్వహిస్తున్న ఈ బాజా జాతీయ విద్యుత్ వాహనాల పోటీలు రెండవ రోజు కొనసాగుతున్నాయి. అయితే రెండవ రోజు గురువారం వాహనాలు యొక్క సాంకేతిక బ్రేక్ నియంత్రిత ట్రాయల్స్ లో ధ్రువీకరణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే మాట్లాడుతూ, బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న బాజా సైండియా పోటీలకు దేశవ్యాప్తంగా 71 టీమ్ లో 2450 మంది విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ పోటీలు 17వ ఎడిషన్ విష్ణు మోటార్స్ స్పోర్ట్స్ బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు జరిగిన పోటీలలో ప్రతి వాహనం బ్రేక్ పరీక్షలు, సాంకేతిక మూల్యాంకనం, శాఖ అబ్జర్వ్ వర్క్స్, డైనమిక్ సంఘటనలు, ధ్రువీకరణ ఈవెంట్స్, ఖర్చు ఆర్థిక ఫైనాన్స్, డిజైన్ ఈవెంట్, ఫైనల్స్ ఇన్నోవేషన్స్, ద్రోణాచార్య వంటి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ రిలేషన్స్ డ్ర్ సతీష్ చంద్ర పరుచూరి, విష్ణు మోటార్ స్పోర్ట్స్ మేనేజర్ మనోసీత్ కుమార్, డీజీఎం కాంతారావు,డాక్టర్ కే సి వొర, ఎస్ బాలరాజ్ బజాజ్ సైన్ ఇండియా డాక్టర్ అరుణ్ అవురా, హీరో మోటో కార్ప్స్ కంపెనీ సిటిఓ, మేనేజర్ బాపిరాజు అశోక్ రెడ్డి సురేష్ నిర్వాహకులు బజాజ్ విద్యార్థులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
## నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రానున్న లోక్ సభా సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా అదనంగా ఓటర్లున్న పోలింగ్ కేంద్రాల పరిధిలో సహాయక కేంద్రం ఏర్పాట్లు చేయడం మరియు లొకేషన్ చేంజ్ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. శాసనసభ ఎన్నికలలో సహకరించిన విధంగానే రాబోయే లోక్ సభా సాధారణ ఎన్నికలను కూడా విజయవంతంగా నిర్వహించడానికి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు అన్నారు. . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎలక్షన్స్ సూపరింటెండెంట్ మధుసూదన్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, బిజెపి ప్రతినిధి విధీషన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మోహన్లాల్, ఎంఐఎం ప్రతినిధి మునిరుద్దీన్ మరియు ఇతర పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాద పూర్వకంగా సిపినీ కలిసిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం రెడ్డి గురువారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాదను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఏ సి పి నీ అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు ఎంపీ ఎలక్షన్ సందర్భంగాముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.



గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# గృహ జ్యోతి దరఖాస్తుల స్వీకరణ



రామయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 6 గ్యారంటీలలో గృహ జ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) అమల్లోకి వచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట మండల ఎంపీడీవో రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు గృహలక్ష్మి స్కీం అందని లబ్ధిదారుల రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి స్కీం జీరో బిల్లు వర్తించని వినియోగదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వినియోగదారుని కరెంట్ బిల్లు రిసిప్ట్,2 ప్రజా పాలన రిసిప్ట్,3 తెలంగాణ రేషన్ కార్డు,4ఆధార్ కార్డు నెంబర్,5 సెల్ ఫోన్ నెంబర్ జిరాక్స్ లను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ విట్టల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరరించిన అపర్ణ పాటిల్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా అపర్ణ పాటేల్ గురువారం బాధ్యతల స్వీకరించారు ముందుగా మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో



చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ కి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ అధికారులు ఈ సందర్భంగా అపర్ణ పార్సెల్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# మర్యాద పూర్వకంగా సిపినీ కలిసిన టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నూతన ఏసీపీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి రవీందర్ గురువారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధ ను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సి పీ ఆయనను అభినందించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి టాస్క్ ఫోర్స్ కీలకంగా పాత్ర పోషించాలని సూచించారు.



# ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు



మేజర్ న్యూస్,నంగునూర్:- నంగునూరు మండలం అక్కెనపల్లి పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్కెనపల్లి గ్రామానికి చెందిన ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి తెలిపారు.వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు రాజగోపాల్ పెట్ ఎస్సై, పోలీసుల ఆధ్వర్యంలో అక్కెనపల్లి గ్రామ పెద్ద వాగు లోకి వెళ్ళారు. ఇసుక ట్రాక్టర్లను రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ తరలించారు.గ్రామానికి చెందిన నూనె రాజు, జంగొని శ్రీకాంత్, నందెబాయిన మల్లేశం,తిప్పని చంద్రశేఖర్,పుదరి వంశీ, గోనెపల్లి మల్లయ్య ల ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని చెప్పారు.

## ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ ,ఎంపీడీఓ వై.అరుణ రెడ్డి, ఎంపీటీసీలు జానాబాయి లావణ్య నరేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ మండల స్థాయి గ్రామాల స్థాయి మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు కుర్చీ ఆటల పోటీలు నిర్వహించి వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందించి శాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల తమ సహకారం ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. గత పదేళ్ల ముందు ప్రజలు ఎలా





క్రమశిక్షణతో ఉండే వారో ఇప్పుడు కూడా పిల్లలు తల్లి మాటలే ఎక్కువ వింటారు కాబట్టి మీరే పిల్లలను క్రమశిక్షణతో ఉండేలా చూసుకొని మీలాగే అన్ని రంగాలలో ముందుండేలా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు.ఎందుకంటే ఇప్పుడున్నటువంటి రోజుల్లో అనేక విధాలు అయినటువంటి ఎన్నో రకాల చెడు వార్తలు బయట వింటున్నామని అందుకే పిల్లలు తల్లి మాట ఎక్కువ అంటారు కాబట్టి వారికి మీరే క్రమశిక్షణ నేర్పాలని అన్నారు అలాగే మన దేశంలో మహిళ రాష్ట్రపతి, మహిళ గవర్నర్, మన ఎంపీడీవో కూడా మహిళల ఉండటం చాలా గర్వకారణమని అన్నారు అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ రేపు మహిళా దినోత్సవం నాడు మహాశివరాత్రి సెలవు ఉండడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ ని అడగగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి మహిళలకు కూడా ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని వారు సాధించుకున్నవి వారు ప్రోత్సహించుకొనేలా ఉండటానికి మార్చి 8 ని మహిళా దినోత్సవంగా నియమించటం సంతోషమని అందరితో కలిసి వేడుకలు జరుపుకోవడానికి మహిళలకు మంచి అవకాశం అని అందరితో కలిసి వేడుకలు అలాగే దేశంలోని మహిళలు 33 శాతం వారికి చదువుల్లో కానీ ఉద్యోగాల్లో కానీ రిజర్వేషన్ లో ప్రభుత్వం ఉద్యోగాలలో కల్పిస్తుందని కానీ జనాభా లెక్కల్లో మాత్రం 50% మహిళలు ఉన్నారని అందరు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఇంకా ముందు ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ మహిళలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి. జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్. ఐకేపీ ఎపిఓ నరేందర్. డాక్టర్ కోమలి. జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ ఎర్రవల్లి ప్రవీణ్ ఆశ వర్కర్లు ఐకెపి సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శలో అవగాహన సదస్సు

### -పలు అంశాల పై విద్యార్థినులకు అవగాహన



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్షిత్ కౌర్ అధ్వర్యంలో గురువారం గర్ల్ చైల్డ్ ఎంపవర్ మెంట్ క్లబ్ ను ఏర్పాటు చేసి 6నుండి10 మంది బాలికలను గ్రూప్ గా నియమించి వారికి పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజ్జంకి కేడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రవీనా,అడ్వకేట్ బాబాయ్ మాత,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు నసీమా,ఉపాధ్యాయురాలు మాధవి,సుగుణ లు హాజరై విద్యార్థినులకు ఆర్థిక అక్షరాస్యత,ఆర్థిక అంశాలు,చట్టపరమైన,ఆరోగ్యం,పరిశుభ్రత,జీవన నైపుణ్యాల వంటి పలు అంశాలపై అవగాహన కల్పించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్షిత్ కౌర్ తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలు తక్షణమే పరిష్కారం డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలు తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు మండలంలోని సిరూర్ గ్రామంలో గురువారం నాడు ధరణి సమస్యలపై గ్రామస్తులతో సమావేశమై క్షేత్రస్థాయిలో పెండింగులో ఉన్న రైతు సమస్యలపై అధ్యయనం చేశారు ఈయొక్క ధరణి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాహసిల్దార్ కోరారు భూ సమస్యలపై సమస్యలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయకుమార్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బాసిత్ పటేల్, ఖదీర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి వారి ఆలయంలో సాయంత్రం పండ్ల వితరణ

కొల్చారం, సూర్య మేజర్ న్యూస్, మండల కేంద్రమైన స్థానిక వీరభద్ర ఆలయంలో శుక్రవారం నాడు మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా నిరంతర అభిషేకం ప్రత్యేక పూజలు మరియు ఉపవాస దీక్షలు సాయంత్రం పండ్లవితరణ జరుపబడును కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అలయ కమిటీ సభ్యులు ర్యాగల ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని 01-02-2024 నుండి 31-05-2024 వరకు టి.యస్.బి.సి. స్టడీ సర్కిల్, సంగారెడ్డి నందు నిర్వహిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ. ఎ. జగదీశ్ తెలిపారు. టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 కొరకు దరఖాస్తు చేసి ఉండవలెను. అభ్యర్థులు తేది:-04-03-2024 నుండి 07-03-2024 వరకు మెదక్ మరియు సంగారెడ్డి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. తల్లితండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలి. అభ్యర్థుల ఎంపిక విధానం రిజర్వేషన్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుంది. అభ్యర్థులు డిగ్రీ కులం, ఆదాయం, ఆధార్కార్డ్ , పాస్పోర్టుసైట్ ఫోటోతో టీఎస్ బిసి స్టడీ సర్కిల్ యందు నేరుగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అభ్యర్థులు డిగ్రీ యందు 50% కంటే ఎక్కువగా మార్కులు, బీటెక్ డిగ్రీ కలిగిన వారు 60% కంటే ఎక్కువగా మార్కులు కలిగి ఉండవలెను. నిరుద్యోగులు ఈ చక్కటి అవకాశాన్ని అందరు వినియోగించుకోగలరని వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. జగదీశ్ తెలిపారు. మరిన్ని వివరాలకు 08455-277015 నెంబర్ కు సంప్రదించగలరు.

## హైమాస్ట్ లైటును ప్రారంభించిన ఎంపీటీసీ



ఝరాసంగం,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన ఝరాసంగంలో గురువారం హై మస్ట్ లైటును స్థానిక ఎంపీటీసీ రజినిప్రియ సంతోష్ పాటిల్ ప్రారంభించారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి నిధులు లక్ష రూపాయలు ఖర్చు చేసి ప్రధాన చౌరస్తా వద్ద హైమాస్ట్ లైటును బిగించారు. దీనిని ఎంపీటీసీ రజని ప్రియ చేతుల మీదుగా బీఆర్ఎస్ నాయకులు ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఫ్లెక్సీనీ చించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఝరాసంగం,మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీని చించివేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఫ్లెక్సీని చించివేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు పార్టీ అంటే గిట్టక ఫ్లెక్సీని చించి వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ కుమార్ పాటిల్, దేవిపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్లు అప్పుల కుప్ప చేసిన కెసిఆర్

- రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి లబ్ధిదారులు
- జోగిపేటలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరిస్తా
- 139 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర విద్యవైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ





అందోల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుపై 7 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా ప్రాజెక్టులకు క్రాక్‌లు వచ్చాయని, అవి నీటి మునిగే అవకాశాలున్నాయన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా అందోలు?జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని రూ.138.11 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల పేరిట రూ.లక్షల కోట్లను దోచుకున్నారని, గత తొమ్మిదేళ్ల పాలనలో అవినీతి, మోసం, అబద్దాలు, దోపిడీ జరిగిందని ఆయన విమర్శించారు. 60 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో సాధించుకున్న తెలంగాణతో బతుకులు మారుతాయనుకుంటే అంతా అవినీతిమయమైందన్నారు. రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా తయారు చేసింది బీఆర్ఎస్ పార్టీయేనన్నారు. కాంగ్రెస్ పాలనలో నిర్మించిన నాగార్జున సాగర్, పోచంపాడ్, సింగూర్ ప్రాజెక్టులు వంటివి నిర్మిస్తే ఏనాడు వాటిపై ఏలాంటి ఫిర్యాదులు రాలేవని, నష్టం జరగలేదని, నిర్మాణంలో ఏలాంటి లోపం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వేచ్ఛ నిర్బంధం ఉండేదని, ఏవరైన మాట్లాడితే సమస్యను చూపిస్తే పోలీసులతో అణిచి వేయించే వారని, ప్రజలకు బీఆర్ఎస్ మంత్రులు కలిసే వారు కారని, కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, గతంలో మాదిరిగానే సెక్రటరీయేట్‌కు మంత్రులుగా మేము వేళ్తున్నామని, ప్రజల నుంచి ఆర్జీలు తీసుకుంటున్నామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ?40 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ లబ్ధి: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్‌తో రాష్ట వ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. జీరో బిల్లులను లబ్ధిదారులకు మంత్రి దామోదర్ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలుబెట్టుకోవడంలో ముందుంటుందన్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 168903 కుటుంబాలకు, జోగిపేట డివిజన్ పరిధిలో 29832 కుటుంబాలకు ఉచిత విద్యుత్‌కు అర్హులని ఆయన తెలిపారు.

**మార్చి 11న మరో గ్యారంటీని అమలు చేస్తాం:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పామని ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటివరకు మహిళలకు ఆర్‌టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్‌లను అమలు చేస్తున్నామన్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇండ్ల పేరిట పేదలకు జాగా ఉన్న వారికి రూ.5 లక్షలు, స్థలాలు లేని వారు 100 గజాల స్థలాన్ని ఇవ్వబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మార్చి 17నాటికి 100 రోజులు కాబోతుందని, అప్పటిలోగా ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చే దిశగా ప్రయత్నం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, మాజీ ఎంపీ సురేష్ షేట్కార్, ఆర్అండ్‌బీ ఈఈ రాంబాబు, ఈపీహెచ్ వీరప్రతాప్, డీసీహెచ్ఓ సంగారెడ్డి, ఆర్‌డీవో పాండు, టీఎస్ఈడబ్లు?యుఐడీసీ డిప్యూటీ ఈఈ రాంకుమార్, కమిషనర్ తిరుపతి, చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ డేవిడ్, కౌన్సిలర్‌లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, పి.రేఖా ప్రవీణ్, హరికృష్ణాగౌడ్, నాగరాజ్, దుర్గేష్, చందర్, ఆర్.భవానీ నాగరత్నంగౌడ్, ఉల్వాల మాధవి వెంకటేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతరకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం ఏడుపాయల జాతర ఆవరణలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా శాఖలను సమన్వయం చేస్తూ సకల సౌకర్యాలు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ జాతరకు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు తండోప తండోలుగా తరలి వస్తారని. ప్రతి ఏడాది భక్తుల తాకిడి పెరుగుతూనే వుంది. ఇప్పటికే 07 లక్షలకు పైగా భక్తులు దుర్గ భవాని మాతను దర్శించుకొనున్నట్లు ప్రాథమిక అంచనా వేసామని అన్నారు. భక్తుల తాకిడికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించింది. జాతర నిర్వహణకు. త్రాగు నీరు, మరుగుదొడ్లు, అదనపు స్నాన ఘట్టాలు, , అంతర్గత రోడ్లు, వైద్యం, వసతి, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, రహదారుల అభివృద్ధి , క్యూలైన్ ఏర్పాటు తదితర అనేక ఏర్పాట్లు గత జాతర అనుభవాలను పరిగణనలోకి తీసుకొని లోపాలను సరిదిద్దుకుంటు ఏర్పాట్లను విస్తృత పరిచారు. భక్తులకు సజావు దర్శనమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర యంత్రంగాలు ప్రత్యేక దృష్టి సారించి పక్కా ప్రణాళికతో జాతరకు ముందే అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేశామని వివరించారుజాతరకులక్షల సంఖ్యలో బక్తులు వస్తున్న నేపథ్యంలో. పారిశుధ్యం పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పారిశుధ్య నిర్వహణకు కార్మికులను ఎర్పాటు చేసిందన్నారుమేడారం లో శాంతి బద్రతల పరిరక్షణకు, జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. వేల పోలీస్ సిబ్బందితో సిసి కెమెరాలు, జాతర పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను ఎర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి చైర్మన్ బాలా గౌడ్, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తాం

## కాంగ్రెస్ నాయకులు



చేగుంట: మేజర్ న్యూస్ :- దశాబ్ద కాలం పాటు అవినీతి పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ చేసిన బి.ఆర్.ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని మల్కాజ్ గిరి, దుబ్బాక నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. గురువారం చేగుంట లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ జరిగిన చేర్పుల కార్యక్రమంలో వారు మాట్లాడారు. బి.జె.పి. బీ.ఆర్.ఎస్ పార్టీలకు రాజీనామా చేసిన అనేకమంది మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి. ఆర్ .ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, రెడ్డి పల్లి పి.ఎ.సి.ఎస్ మాజి అధ్యక్షులు, ప్రస్తుత బీజేపీ నాయకులు తాడెం వెంగళరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించి, అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు. అభివృద్ధి పేరిట ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, వేలాది కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రం తమ జాగీరు గా భావించి, కుటుంబ పాలన కొనసాగిస్తూ, అనేక దౌర్జన్యాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసారు అని అన్నారు. నాటి పాలనలో ప్రశ్నించిన వారందరినీ కేసులు పెట్టి భయపెట్టి నిరంకుశ పాలన చేశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బి.ఆర్.ఎస్ పాలనలో జరిగిన అవినీతినంతా బయటకు తీసి, ఆ పార్టీని భూస్థాపితం చేయడం తథ్యమని అన్నారు. అనేకమంది ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నిరంకుశ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పాత, కొత్త వారిని కలుపుకొని ముందుకు సాగుతామన్నారు గత పదేళ్లుగా పార్టీకి సేవ చేసిన కార్యకర్తలను పార్టీ మర్చిపోదని, కొత్తగా వచ్చిన వారిని కూడా కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. కార్యకర్తలకు ఎలాంటి అవసరం వచ్చిన తామున్నామన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అనంతరం పార్టీలో చేరిన తాడెం వెంగళరావు తో పాటు మాజీ ఎంపీపీ అల్లి రాము, మాజీ సర్పంచులు అంజా గౌడ్, జగన్ గౌడ్ ,నగేష్, గణేష్ ,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు అంజిరెడ్డి, మహమ్మద్ సాబేర్, నదీమ్ హసన్ అలీ కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, నాయకులు సంద్రుగు శ్రీకాంత్, జూకంటి రాజా గౌడ్ ,సతీష్ కుమార్, శ్రీనివాస్, కొండల్ రెడ్డి, సాయి కుమార్ గౌడ్, సోమ వెంకటేష్, మోజామిల్, స్టాలిన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ,బీ.ఆర్.ఎస్ పొత్తుపై అవాకులు చెవాకులు పేలితే ఖబర్దార్..!

**బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీ.ఆర్.ఎస్,బీఎస్పీ పార్టీల మధ్య కుదిరిన పొత్తుపై యావత్ తెలంగాణ రాష్ట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే ఈ రెండు పార్టీల పొత్తుపై ఓర్వలేని కొన్ని పార్టీల నేతలు అవాకులు చవాకులు పేలితే ఖబర్దార్ అంటూ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు హెచ్చరించారు.గురువారం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధే లక్ష్యంగా ఏర్పడ్డ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ముందు చూపుతో బీ.ఆర్.ఎస్ తో పొత్తు పెట్టుకోవడం తెలంగాణ రాష్ట్ర దళితులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.ఈ రెండు పార్టీల అలయన్స్ తో ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు ఎంపీ సీట్లు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. అన్ని పార్టీల నాయకులు అవహేళన మాటలకు దళిత సమాజం గమనిస్తుందనీ త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఓటుతో సమాధానం చెబుతామంటూ హెచ్చరించారు.ఇకనైనా ఇతర పార్టీల నేతలు విమర్శించేముందు ఆలోచించుకొని మాట్లాడాలని ఇతవు పలికారు.తెలంగాణలో దళిత సమాజం ఏకతాటిపైకి వచ్చి దళితుల సత్తా చూపించే సమయం ఆసన్నమైందని అన్నారు.రాష్ట అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తమ పార్టీల గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. దళితులకు రాజ్యాధికారం దక్కేవరకు ప్రవీణ్ కుమార్ పోరాటం ఆగదని ఆయన పోరాటంతో దళితులంతా ఏకతాటిపైకి వస్తున్నారని అన్నారు.ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఎస్పి, బీ.ఆర్.ఎస్ పార్టీలు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని కచ్చితంగా గెలిచి తీరుతామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల

# అధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి



కోహెడ సూర్యమేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన పెరుగు నరేందర్‌రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ చేతుల మీదుగా గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యకర్తలతో సమేకమై పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. అనంతరం పెరుగు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మండల నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండల పరిధిలోని రంగదాంపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ఉపాధ్యాయురాలుగా వారి యొక్క విధులు నిర్వహించి వారి యొక్క అనుభవాలను సభాముఖంగా తెలియజేయడం జరిగింది. విద్యార్థులలో డీఈవోగా టి ప్రశాంత్,ఎంఈఓ గా సిహెచ్ సృజన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఎస్ శ్రీజ లు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞా దేవి, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సంతోషలక్ష్మి, గణేష్, పద్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఖేడ్ మున్సిపాలిటీ కేంద్రంలో పాఠశాల అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ అదనపు గది ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరానగర్ మార్వాడిగాల్లి లో నూతన అదనపు అంగన్వాడి గది సెంటర్ ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అందవలసిన విద్య మధ్యాహ్న భోజన సౌకర్యాలు విద్యార్థులకు చదువు పట్ల అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు ఉపాధ్యాయులు సహకరించాలని సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు అలాగే అవగాహన కల్పించాలని తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విశ్వనాథం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షట్కర్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్.కౌన్సిలర్ లు వివేకానంద.హనుమాన్లు సద్దాం.నాయకులు సుభాష్ గౌడ్ మనోహర్ ఉపాధ్యయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




